# దేవుని రక్షణ పథకము

| | | |
|---|---|---|
| కృప<br>ఎఫెసీ 17,28 | మారు మనస్సు<br>అపొ కా 2:38<br>రోమా 2:4; లూకా 13:3 | పరిశుద్ధాత్మ వరం<br>అపొ 2:38, 39, 19:6 |
| వినుట<br>రోమా 10:14, 15 | | |
| తప్పు ఒప్పుకొనుట<br>అపొ కా 2:37<br>యోహాను 8:9 | బాప్తిస్మం<br>అపొ కా 2:38,<br>16:33, 19:5 | |

ఒక వ్యక్తి ఏలాగు రక్షించబడతాడు? ప్రశ్న వినగానే నీ హృదయములో "సమ్మకము" తప్పనిసరిగా ప్రారంభమై ఉంటుంది. లోక పాపములను మోసికొనిపోవు దేవుని గొర్రె పిల్లయైన యేసుక్రీస్తుతో జీవించి, ఆయన మూలముగా అధ్యయనం చేసిన అపొస్తలుల ద్వారా అద్భుతమైన బైబిల్ రక్షణ పథకము ఏర్పాటు చేయబడినది, ఇవ్వబడినది. (యోహాను 1:29) ఆ రక్షణ పథకం.

మొదటిది:- యేసుక్రీస్తు త్యాగపూరితమైన బలియాగము ద్వారా తప్పిపోయిన మానవులంతా తిరిగి ఆహ్వానించుటకు దేవుని ప్రేమ, దయయేనని గుర్తించుట. దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారుని ద్వారా పుట్టిన వాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశించక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను (యోహాను 3:16). మీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు. దేవుని వరమే. అది క్రియలవలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయ పడవీలులేదు (ఎఫెసీయులకు 2:8,9). దేవుని సంబంధమైన మూలముగానే నీకు దేవునియొక్క ప్రేమను గూర్చిన వర్తమానము నీవు వినుటకు, ఈ కర్ర పత్రిక నీయొద్దకు వచ్చుటకు కారణము దేవుని కృపయే ! "....కాగా వినుట వల్ల విశ్వాసము కలుగును. వినుట క్రీస్తును గూర్చిన మాట వల్ల కలుగును" (రోమా 10:17).

రెండవది:- పరిశుద్ధాత్మ, నిన్ను పాపివని ఒప్పించుట ద్వారా ఒప్పుకొన్నావని నమ్ముము. ఈ క్రింది వాటిని పరిశుద్ధాత్మ, నిన్ను ఒప్పిస్తేనే గాని నమ్మలేవు, ఒప్పు కోలేవు.

నమ్ముము:

(ఎ) నీవు పాపివని, "ఏ భేదమును లేదు, అందరూపాపము చేసి దేవుడను గ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు (రోమా 3:23).

(బి) దేవుని యొక్క పథకము నుండి నీవు తప్పిపోయావని, "ఏలాయనగా పాపము వలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము యేసుక్రీస్తునందు నిత్యజీవము" (రోమా 6:23).

(సి) యేసుక్రీస్తు పాపము లేనట్టి దేవుని ఏకైక కుమారుడని, "ఆయన యందు విశ్వాసముంచువానికి తీర్పు తీర్చబడదు. విశ్వసించువాడు దేవుని అద్వితీయ కుమారుని నామమందు విశ్వాసముంచలేదు. గనుక వానికింతకు మునుపే తీర్పు తీర్చబడెను "(యోహాను 3:18).

(డి) యేసుక్రీస్తు దేవుని యొక్క గొర్రె పిల్ల అని, "లోకపాపములను మోసికొనిపోవు దేవుని గొర్రెపిల్ల అనే"( యోహాను 1:29,36). ఆయన మన పాపములకు సంపూర్ణమైన బలిగా యున్నాడు.

(ఇ) ఆయన ప్రపంచంలోని అందరిని ప్రేమించువాడు. ప్రతి వానిని, నిన్ను పాపముల నుండి రక్షించుటకు చనిపోయెను. "లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని, లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు" (యోహాను 3:17)

(ఎఫ్) రక్షణ పొందుటకు నీవు ఏమీ చెల్లించవలసినది లేదు. నీవు ఏమీ చేయవలసిన పనిలేదు. ఆయన కృప వలన అంతా చెల్లించబడినది. "పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి, బంగారు వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదుగాని, అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు గొర్రెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా" (1పేతురు 1:18,19). రక్షించబడుటకు దేవుని ఆత్మ నిన్ను ఒప్పించినపుడు నీవు విశ్వాసముంచవలసినదే తప్ప ఏమీ చేయవలసిన పనిలేదు.

పేతురు ఉపన్యాసము ద్వారా విశ్వసించిన మొట్టమొదటి ప్రజలు వారి పాపములు నిమిత్తం, రక్షణ నిమిత్తం ...... హృదయములో గుచ్చబడినవారై సహోదరులారా మేమేమి చేయవలెను? అని శిష్యులను అడిగిరి (అపొ 2:37). ఆ రోజున నీకు సమాధానం ఆ రోజున వారికి చెప్పినదై యున్నది.

మూడవది:- పశ్చాత్తాప పడుము......(అపొ 2:38).

(ఎ) దేవుడు నీ జీవితము కొరకు ఉద్దేశించిన పథకము నుండి తొలగి, దూరమై ఉన్నట్లయితే.

(బి) నీ జీవితము అంతటి మీద ఆయన ప్రభువుగా ఉండుటకు ఆయనవైపు తిరిగి ఆయనను సేవించుటకు

నాల్గవది:- "......మరియు ప్రతివారూ బాప్తిస్మము పొందవలెను....ఏలాగా? ఏ అధికారము లేక శక్తి వల్ల?...."యేసుక్రీస్తు నామములో " (అపొ 2:38). ఎందు నిమిత్తం? ......పాపక్షమాపణ నిమిత్తం?......యేసు పునరుత్థానముతో క్రొత్త సృష్టిగా జీవించునట్లు నీటి సమాధిలో పాత జీవితంతో యేసుతో పాటు సమాధిచేయబడునట్లుగా జీవించుటయే బాప్తిస్మమైయున్నది. "క్రీస్తు యేసులోనికి బాప్తిస్మం పొందిన మీరందరూ ఆయన మరణములోనికి బాప్తిస్మం పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలోనుండి ఏలాగు లేపబడెనో, అలాగే మనమును నూతన జీవితము పొందిన వారమై నడుచు కొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి " (రోమా 6:3-4).

ఐదవది:- పరిశుద్ధాత్మ అను వరమును పొందుము. ఎవరైనను నిన్ను అవివేకముగా బుద్ధిహీనముగా జీవిస్తున్నావని అంటే దానిబట్టి దేవునిని సిగ్గుపరచకు. నీవు నిజంగా విశ్వసించి, పశ్చాత్తాపపడి, పరిశుద్ధాత్మ ద్వారా పాపముల విషయమై ఒప్పించబడి యేసుక్రీస్తు నామములో బాప్తిస్మం పొంది, నీ జీవిత ఆశలన్నిటి విషయములో చనిపోయి, ఏ మాత్రమును వెనుదిరగక దేవుని రాజ్యము నిమిత్తం జీవించినట్లయితే దేవుడు నిన్ను తన ఆత్మతో నింపును. ఈ వాగ్దానము మీకు, మీ పిల్లలకును, దూరస్థులందరికిని . అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారందరికిని చెందునని వారితో చెప్పెను "(అపొ 2:39). క్రొత్తగా జన్మించిన శిశువు ఏడ్చుటకై పుట్టినట్లు, పాలు త్రాగునట్లుగా నీవు క్రొత్త భాషలతో మాట్లాడుదువు. (చూడుము అపొ 10:44-46, 11:15-17, 19:6). ఇది నీ జీవితములో జరిగినట్లైతే ఏ ప్రశ్నలేయకనే పొరుగు ఇది తెల్పుకొంటారు.

-- S.M.S.

For Prayer or further counselling, contact : http://www.v-p-m.de

http://www.sayadi-al-nas.ae

صيادي الناس

Order No.
DC - 823 TG